సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను మా ప్రతినిధి ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

91829 05602

నంబర్‌లో సంప్రదించండి

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

- వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' సమన్వయకర్త కె.కె.రాజు
- 49వ వార్డులో 'గడప గడపకు మన ప్రభుత్వం'



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న కె.కె.రాజు

మద్దిపాలెం: పేదలకు చేయూతనిచ్చే సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం 49వ వార్డు మురళీనగర్–5 సచివాలయం పరిధి పట్టాభిరెడ్డితోట తదితర ప్రాంతాల్లో డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ అల్లు శంకరరావుతో కలిసి ఆయన పర్యటించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతులను తక్షణం పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా అందాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్ పనిచేస్తున్నారన్నారు. అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా శ్రమిస్తున్నారని చెప్పారు. అభివృద్ధి విషయంలో ప్రజలకు మౌలిక వసతులకు సంబంధించి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అభివృద్ధి పథంలో విశాఖ మరింత ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మహిళా సాధికారత, విద్య, ఉపాధి తదితర విషయాలపై ప్రత్యేక దృష్టి సారించి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్ రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, డైరెక్టర్లు రాయుడు శ్రీను, నూకరాజు, సింహాచలం దేవస్థానం బోర్డు సభ్యుడు సప్పంగి శ్రీనివాసరావు, వీఆర్ గార్డెన్స్ కాలనీ పెద్దలు బాపునాయుడు, డైరెక్టర్లు ఎస్.రవికుమార్, 49వ వార్డు నాయకులు ఆదిరెడ్డి శ్రీను, ఢిల్లీరావు, కమలకుమారి, పరదేశీనాయుడు, చంద్రశేఖర్, నాగరాజు, చైతన్యహరి, బి.శంకర్, మున్న, సిహెచ్.శ్రీను, పావని, నగరాజు, శివరాంప్రసాద్, చైతన్య, బి.రాము, జె.వెంకటరావు, సీనియర్ నాయకులు కె.వి.బాబా, బైపి, కర్రి రామారెడ్డి, వసంతల అప్పారావు, హరిపట్నాయక్, షేక్ బాబ్జి, కె.చిన్న, ఆదిరెడ్డి, నేపాల్ శ్రీను, గురువోజీ, ఎస్.వెంకటేష్, ఎ.సునీల్, జీవీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కంచి కామకోటి పీఠాధిపతిని దర్శించిన సీపీ



విజయేంద్ర సరస్వతికి ఫలాలు సమర్పించి ఆశీస్సులు అందుకుంటున్న పోలీస్ కమిషనర్ శ్రీకాంత్

సీతంపేట: స్థానిక శంకరమఠంలో వేంచేసియున్న కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశంకర విజయేంద్ర సరస్వతిని శనివారం సాయంత్రం నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. ఉదయం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హైకోర్టు అడ్వకేట్ కాశ్యప్ స్వామిని దర్శించుకున్నారు. సాయంత్రం మఠంలో ఏర్పాటు చేసిన ముట్నూరి జలజాక్షి గాత్ర కచేరి, వాయులీనం, చాగంటి కిరణ్మయి సహాయ గానం అలరించాయి. శంకరమఠం అధ్యక్షుడు డాక్టర్ టి.రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యసనాలకు దూరంగా యువత



విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలిస్తున్న ఎస్ఐ దివ్యభారతి

మద్దిపాలెం: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కంచరపాలెం ఐదో పట్టణ ఎస్ఐ దివ్యభారతి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధి కప్పరాడ బాపూజీనగర్‌లోని ఓ కమ్యూనిటీ హాల్లో శనివారం తల్లిదండ్రులు, విద్యార్థులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలను చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని, వారి ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇటీవల కాలంలో యువత గంజాయి, మద్యానికి ఎక్కువగా బానిసలవుతున్నారని, వారిని ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. దిశ చట్టం కోసం వివరించారు. ప్రతి మహిళ దిశ యాప్‌పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ యాప్ ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని వివరించారు. ఏదైనా ఆపద వస్తే 100కు డయల్ చేయాలని, సమస్య వచ్చినప్పుడు పోలీసులను సంప్రదిస్తే వెంటనే పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు అన్ని ప్రాంతాల్లో నిఘా ఉంచారని, అన్ని విధాలుగా వారికి భద్రత కల్పిస్తారని ఎస్ఐ దివ్యభారతి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సతీష్, కానిస్టేబుల్ చంద్రారావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

చిన్నారుల సంక్రాంతి సంబరాలు



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

మద్దిపాలెం: జీవీఎంసీ 53వ వార్డు పార్వతీ నగర్‌లోని అన్నూర్ ప్లే–స్కూల్‌లో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. చిన్నారులు హరిదాసు వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. నిర్వాహకులు చిన్నారులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ షేక్ ఫరీద్ మాట్లాడుతూ సంక్రాంతి పండగ అన్ని వర్గాల వారికి చెందినదన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ షహరత్ బీబీ, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి పింఛన్ అందజేత



బాధితుడికి పెన్షన్ అందిస్తున్న బర్కత్ అలీ

మద్దిపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్సార్ పింఛన్ కానుక పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందజేస్తున్నారు. 53వ వార్డు మద్దిపాలెంలో కిడ్నీ బాధితుడైన కె.మోహన్‌రావుకు డయాలసిస్(సీకేడీయూ) నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.10 వేలను శనివారం లక్ష్మీనగర్ 298 సచివాలయంలో అతడికి కార్పొరేటర్ బర్కత్ అలీ అందించారు. కార్యక్రమంలో షేక్ బాబ్జి, ఝూన్సీ, చాందిని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జోరుగా అభివృద్ధి పనులు



గోశాలపాలెంలో నిర్మించిన సీసీ డ్రెయిన్

సీతంపేట: జీవీఎంసీ 43వ వార్డు గోశాలపాలెంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. సుమారు రూ.30 లక్షలతో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు నిర్మిస్తున్నారు. ఈ ప్రాంతంలో చాలా కాలం కిందట నిర్మించిన రోడ్లు, డ్రెయిన్లు శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానికుల వినతి మేరకు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ చొరవతో నిధులు మంజూరయ్యాయి. వారం రోజులుగా పనులు జరుగుతున్నాయి. మరికొద్ది రోజుల్లో పనులు పూర్తవుతాయని సిబ్బంది తెలిపారు.

బోరుకు మరమ్మతులు



మరమ్మతులు చేస్తున్న జీవీఎంసీ సిబ్బంది

మద్దిపాలెం: జీవీఎంసీ 53వ వార్డు మద్దిపాలెంలో హైవేకు పక్కనే ఉన్న జాకీర్‌హుస్సేన్ నగర్‌లో తాగునీటి బోరుకు జోన్–5 అధికారులు శనివారం మరమ్మతులు చేయించారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. బోరును బాగుచేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఏయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ఏయూక్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన 2023 సంవత్సరం క్యాలెండర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, పల్సస్ గ్రూప్ సీఈవో డాక్టర్ జి.శ్రీనుబాబు, హెచ్‌ఆర్‌డీసీ సంచాలకులు ఆచార్య టి.వి కృష్ణ, డాక్టర్ జి.రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అబిద్‌నగర్‌లో సామాజిక భవనం ప్రారంభం



భవనాన్ని ప్రారంభిస్తున్న మేయర్ హరివెంకట కుమారి, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాస్

సీతంపేట: జీవీఎంసీ 44వ వార్డు అబిద్‌నగర్‌లోని షాదీఖానా సమీపంలో రూ.45.85 లక్షలతో సామాజిక భవనం నిర్మించారు. దీనిని శనివారం మేయర్ గొలగాని హరివెంకటకుమారి, నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూవె వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా ప్రజలకు అందాలనే సచివాలయం, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలను అందిస్తూ, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తున్నారని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా సచివాలయ నూతన భవనాలు నిర్మిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, సింహాచలం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడు సంపంగి శ్రీనివాసరావు, ఈఈ శ్రీనివాసరావు, డీఈ భరణికుమార్, ఏఈ అర్చనా మేరీ, స్థానిక నాయకులు హబీబ్, హీర, సోఫియా, శ్యామలదేవి, సీతారామ్, ఎం.గోపి, పి.గోపి, సుధాకర్‌రెడ్డి, ఆదినారాయణ, బషీర్, ఆర్పీలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి



ఎంపీ విజయసాయిరెడ్డిని సత్కరిస్తున్న శ్రీనుబాబు

మురళీనగర్: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కోరారు. ఈ మేరకు ఆయన రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డిని ప్రభుత్వ అతిథి గృహంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని శ్రీనుబాబు చెప్పారు. విజయసాయిరెడ్డిని సత్కరించి సింహాద్రినాథుడి జ్ఞాపికను అందించారు.

ప్రతి ప్రయాణం కొత్త పాఠం



అమరేంద్రను సత్కరిస్తున్న రచయితలు

సీతంపేట: నేను చేసిన ప్రతి ప్రయాణం నుంచి కొత్త పాఠం నేర్చుకున్నానని ప్రముఖ యాత్రా సాహిత్య రచయిత దాసరి అమరేంద్ర అన్నారు. విశాఖ సంస్కృతి మాసపత్రిక ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ఆయన రచించిన 'గల్ఫ్ గీతం', 'గల్ఫ్ యాత్రాగాథ' పుస్తక పరిచయ సభ జరిగింది. ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ ప్రయాణాలు చేయడం వల్ల కొత్త ప్రదేశాలు చూడటంతో పాటు ఆయా ప్రాంతాల చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు తెలుస్తాయన్నారు. గల్ఫ్ దేశాల ప్రజల జీవన శైలిని అధ్యయనం చేయడానికి గల్ఫ్‌కు వెళ్లానని, యాత్రా సాహిత్యానికి సంబంధించి ఇప్పటి వరకు ఏడు పుస్తకాలు రాశానని తెలిపారు. గల్ఫ్‌లో తాను చూసిన ప్రదేశాలు, తనకు తారసపడిన మనుషులు, మనస్తత్వాల గురించి పుస్తకంలో వివరించారు. ప్రముఖ రచయిత్రి కేఎస్ మల్లీశ్వరి పుస్తకాన్ని సమీక్షించారు. ప్రముఖ అనువాద రచయిత ఎల్.ఆర్.స్వామి అధ్యక్షతన జరిగిన సభలో రచయిత అడపా రామకృష్ణ, విశాఖ సంస్కృతి సంపాదకుడు శిరేల సన్యాసిరావు, పలువురు రచయితలు, సాహితీప్రియులు పాల్గొన్నారు.

కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలని యాత్ర



సంఘీభావం తెలుపుతున్న జెర్రిపోతుల పరశురామ్, సాధన సమితి సభ్యులు

సీతంపేట: కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఫొటో ముద్రించాలని పల్లె నుంచి ఢిల్లీ వరకు ప్రజా పోరు రథయాత్ర నిర్వహించనున్నట్లు కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జెర్రిపోతుల పరశురామ్ తెలిపారు. రామా టాకీస్ రోడ్డులోని అంబేడ్కర్ భవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌బీఐ స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై ముద్రించడంతోపాటు నూతన పార్లమెంట్‌కు ఆయన పేరు పెట్టాలని, గణతంత్ర దినోత్సవంలో ఆయన చిత్రపటం పెట్టాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26న విశాఖపట్నం అంబేడ్కర్ భవన్ నుంచి ఢిల్లీ వరకు ప్రజా పోరు రథయాత్ర చేస్తామని చెప్పారు. ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు మద్దతిచ్చి జయప్రదం చేయాలని కోరారు. పరశురామ్‌తో కలిసి సమితి జాతీయ సలహాదారు ఆళ్ల రామకృష్ణ, ఏఎంఎస్ అధ్యక్షుడు బొడ్డు కల్యాణరావు, బహుజన కళా మండలి కార్యదర్శి ఉదయ భాస్కర్, బి.దీపక్ సంఘీభావం తెలిపారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



సంక్రాంతి ముగ్గు వద్ద మహిళలు, నిర్వాహకులు

మురళీనగర్: మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్కులో వనితా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు ఉత్సాహంగా సాగాయి. మురళీనగర్, మాధవధార పరిసరాలకు చెందిన 30 మంది మహిళలు పాల్గొని తమ ప్రతిభను చాటారు. వీరు వేసిన సంక్రాంతి ముగ్గులు విశేషంగా ఆకట్టుకున్నాయి. వైశాఖి స్పోర్ట్స్ పార్కు అధ్యక్షుడు సనపల వరప్రసాద్, సుజాత జడ్జీలుగా వ్యవహరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలతోపాటు పాల్గొన్న మహిళలందరికి బహుమతులు అందించారు. వనితా వాకర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వి.జయప్రభాశర్మ, రోజారాణి, ఉపాధ్యక్షురాలు కె.వినీల, షీల పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణానికి అడ్డుకట్ట



చిన్నూరు వద్ద భవనంపై అక్రమంగా వేసిన డకింగ్‌ను తొలగిస్తున్న జీవీఎంసీ సిబ్బంది

సీతంపేట: అనుమతి లేకుండా అక్రమంగా అదనపు అంతస్తు నిర్మిస్తున్నారని ఇప్పటికే రెండు సార్లు కాలమ్స్ తొలగించినా.. ఆ భవన యజమాని తీరు మారలేదు. అధికారుల ఆదేశాలు పట్టనట్టు వ్యవహరిస్తూ మళ్లీ కాలమ్స్ నిర్మించి డకింగ్ వేసి శ్లాబు వేయడానికి సిద్ధమయ్యాడు. దీంతో డకింగ్‌ను టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. . సచివాలయ సిబ్బంది తెలిపిన వివరాలిలా.. జీవీఎంసీ 26వ వార్డు అక్కయ్యపాలెం చిన్నూరు వద్ద సర్వే నంబర్ 53లోని 49–43–1 ఇంటి నంబర్‌లో టీడీఆర్ ద్వారా మూడో అంతస్తు నిర్మిస్తున్నట్టు ప్లాన్‌లో చూపించారు. ఇటీవల ప్రభుత్వం రద్దు చేసిన తణుకు టీడీఆర్ చూపించి మూడో అంతస్తు నిర్మించారు. దీనిపై ఫిర్యాదులు రావడంతో టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు గత అక్టోబర్ 27న మూడో అంతస్తు శ్లాబుకు రంధ్రాలు పెట్టారు. కొద్ది రోజుల తర్వాత ఆ రంధ్రాలను మూసి యథావిధిగా పనులు కానిచ్చేశారు. మూడో అంతస్తుకే అనుమతి లేదంటే నాలుగో అంతస్తు నిర్మాణానికి ఉపక్రమించారు. దాని కోసం వేసిన కాలమ్స్‌ను టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఇదివరకే రెండు సార్లు తొలగించారు. అయినా తీరు మారని భవన యజమాని మాత్రం మళ్లీ కాలమ్స్ నిర్మించి నాలుగో అంతస్తు శ్లాబు వేయడానికి శుక్రవారం డకింగ్ వేశాడు. దీనిపై ఫిర్యాదులు రావడంతో శనివారం సాయంత్రం జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది డకింగ్ తొలగించారు. కాలమ్స్‌ను కూడా కూల్చివేస్తామని తెలిపారు.

దివ్యాంగ విద్యార్థులకు సంక్రాంతి కానుకలు



సరకులు అందజేస్తున్న అతిథులు, దాతలు

సీతంపేట: సంక్రాంతి పండగను పురస్కరించుకుని అక్కయ్యపాలెం జగన్నాథపురంలోని ప్రజ్వల్ వాణి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం దాతల సహకారంతో దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. 60 మంది దివ్యాంగ విద్యార్థులకు వెయ్యి రూపాయల విలువైన సరకుల కిట్లు అందజేశారు. 5 కిలోల రైస్, శెనగపప్పు, మినపప్పు, కందిపప్పు, బెల్లం, పాలు, చింతపండు వంటి ఎనిమిది రకాల నిత్యావసర సరకులు కిట్‌లో ఉన్నాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ముఖ్య అతిథులు శ్రీవెంకటేశ్వర డెవలపర్స్ ప్రతినిధులు సీతారామయ్య, నాగరాజు, ఇండియన్ రైల్వేస్ డివిజనల్ ఇంజినీర్ శివనరేష్ కిట్స్ అందించారు. ఈ సందర్భంగా ప్రజ్వల్‌వాణి సంస్థ అధ్యక్షురాలు సుచిత్రారావు మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండగకు దివ్యాంగ పిల్లలు పిండి వంటలు తినేలా దాతల సహకారంతో కిట్స్ పంపిణీ చేశామన్నారు. వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు జె.బాలకృష్ణ, కార్యదర్శి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైభవుడికి కదంబ ప్రసాదం సమర్పణ



కదంబ ప్రసాదానికి సరకులు సిద్ధం చేస్తున్న మహిళలు

మురళీనగర్: కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలో వెలసిన వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయ ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం కదంబ ప్రసాదం సమర్పిస్తామని ఈవో బండారు ప్రసాద్ తెలిపారు. ఈ ఎంతో ప్రసిద్ధి చెందిన ఈ ప్రసాదాన్ని 21 రకాల కూరగాయలు, ఆకుకూరలతో సమ్మిళితంగా తయారు చేయిస్తామన్నారు. ఇందుకోసం అవసరమైన సరకులను మహిళలు శనివారం సిద్ధం చేశారు. ఈ ప్రసాదం తింటే ఆరోగ్యంగా ఉంటామని భక్తులు నమ్ముతారు. దీన్ని ఆలయంలో భక్తులకు వడ్డిస్తారు. ఉదయం పూజలు పూర్తయిన తర్వాత ప్రసాదాన్ని అందిస్తారు.

ఆధ్యాత్మికం

కలియుగ వెంకన్నకు విశేష పూజలు



ప్రత్యేక పూజల్లో అర్చకులు, భక్తులు

కంచరపాలెం: స్థానిక తిక్కవానిపాలెం కలియుగ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి శంకర్ శర్మ, జగనాథశర్మ ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు చేశారు. పద్మావతి, అలమేలు మంగమ్మ సమేత వెంకన్నకు ప్రాతఃకాల తిరువారాధన, అష్టోత్తరాలు, తులసీదళ బిల్వార్చన జరిపారు. గ్రామాధ్యక్షుడు ఉమ్మిడి వాసుదేవరావు పర్యవేక్షణలో కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

వైభవ వేంకటేశ్వరుడికి సుప్రభాత సేవ



మురళీనగర్: కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలో వెలసిన వైభవ వేంకటేశ్వర స్వామికి శనివారం సుప్రభాత సేవ సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. తెల్లవారుజామున సన్నిధి గొల్ల సేవ చేసి సుప్రభాతం చదివి వినిపించారు. అనంతరం అభిషేకాలు చేశారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గోదాదేవి తరపున శ్రీరంగనాథుడికి పాశుర విన్నపం సమర్పించారు. ఉదయం 7.30 గంటలకు బాలభోగం, 9.30 గంటలకు భక్తుల సమక్షంలో శ్రీవారికి అర్చన, మంగళాశాసనం, తీర్థప్రసాద గోష్ఠి, 10 గంటలకు సామూహిక విష్ణు సహస్రనామార్చన, 11.30 గంటలకు రాజభోగ నివేదన చేశారు. మధ్యాహ్నం 200 మంది భక్తులకు అన్నసమారాధన జరిపారు. సాయంత్రం 5.30 గంటలకు ఆకాశ దీపారాధన, 7 గంటలకు స్వామికి నక్షత్ర, కర్పూర, కూష్మాండ, కుంభ హారతులు సమర్పించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి వైభవుడిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో బండారు ప్రసాద్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

In the Honourable Court of the VII th Addl. District Judge at Visakhapatnam.
E.P. 2/2015 IN O.S. 470/2013

Between:
CHETLA BABURAO ....DHr/ Plaintiff
And:
Nowpada Ravi Kumar and another ....JDRs/ Defendants

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటీషన్‌ను, ఇందలి JDRs తాలూకా షెడ్యూలు ఆస్తిని వేలం వేయుటకు దాఖలు చేయగా సదరు అమలు పిటీషను తేది 23-01-2023న పై కోర్టువారి ఎదుట బహిరంగంగా వేలం వేయుటకు వాయిదా అయియున్నది. సదరు వాయిదా దినమున ఎవరైనను పాటదారులు వేలంలో పాల్గొని పాడుకొనదలచినవారు పై కోర్టువారి ఎదుట పై తేదీని అనగా తేది 23-01-2023న ఉదయం 10.30 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥లోపు వేలంలో పాల్గొనగలరు.

షెడ్యూలు వివరములు: Visakhapatnam District, Visakhapatnam, Dwarakanagar Sub Registrar within the Limits, Greater Visakhapatnam Municipal Corporation, Dondaparthi Village in SR No. 45, Block No. 22, Ramalayam Street in 62.20 Sq. Yards or 52.00 Sq. Meters site and House D/No. 46-9-22, Assesment No. 54570 Ward 31. 560 Square Feet Madras Terras roof bounded follows.
East: House of B. Suryakumari, **West:** Joint wall of Nowpada Raghunadharao, **South:** 20 Feet Road, **North:** 8 Feet Road.
East: 42 Feet or 12.80 Meters, **West:** 42 Feet or 12.80 Meters, **South:** 13 Feet 4 Inches or 4.06 Meters, **North:** 13 Feet 4 Inches or 4.06 Meters.
DHR Value: 18,00,000/-, Ameen Value: 24,00,000/-
Place: Visakhapatnam
Date: 08-01-2023
Sri **G.Govinda Reddy**, Advocate
Visakhapatnam, Cell: 9440557424

యువత భవితకు బంగారు బాట



మాట్లాడుతున్న జనసేన నాయకులు

మద్దిపాలెం: యువత భవిష్యత్తుకు, వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు చూపే దిశగా జనసేన పార్టీ ప్రణాళిక రూపొందిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శివశంకర్ తెలిపారు. మాధవధారలోని పార్టీ కార్యాలయంలో పార్టీ డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ బొడ్డేపల్లి రఘు ఆధ్వర్యంలో శనివారం ఆటో డ్రైవర్లకు యూనిఫారాలు, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో యువశక్తి పేరిట నిర్వహించే బహిరంగ సభ జనసేన అధినేత పవన్ కల్యాణ్ యువతను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యావరణ కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, సంకు వెంకటేశ్వరరావు, పీలా రామకృష్ణ, జన సైనికులు, మహిళలు పాల్గొన్నారు.

శారీరక దారుఢ్య పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ

ఏయూక్యాంపస్: పోలీసు ఉద్యోగాల నియామక ప్రక్రియలో శారీరక దారుఢ్య పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మహారాణిపేట సీఐ సోమశేఖర్ సూచించారు. అల్లూరి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు ఉద్యోగార్థుల శిక్షణ తరగతుల శిబిరానికి శనివారం ఆయన హాజరై అభ్యర్థులకు పలు సూచనలిచ్చారు. ఉద్యోగం సాధించడంలో శారీరక దారుఢ్య పరీక్ష తొలి మెట్టుగా నిలుస్తుందన్నారు.

పందుల వీరవిహారం



ఫోర్త్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సంచరిస్తున్న పందులు

సీతమ్మధార: స్థానిక ఫోర్త్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పందులు వీరవిహారం చేస్తున్నాయి. స్టేషన్ ఆవరణలోకి అవి ఎలా వచ్చాయో తెలియని పరిస్థితి. ఎన్నడూ లేని విధంగా పందులు గుంపులుగా సంచరించడంతో స్టేషన్‌కు వచ్చిన వారు భయపడ్డారు. స్టేషన్ సిబ్బంది పట్టించుకోక పోవడంతోనే ఈ సమస్య తలెత్తిందని, ఎవరినైనా గాయపరిస్తే ప్రమాదం తప్పదని పలువురు చెబుతున్నారు. స్టేషన్ పరిసరాల్లో పందులు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
వైజాగ్ నార్త్
9912440606

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వైజాగ్ నార్త్
9010810033
Office mail : sakshiadvtvsp@gmail.com